# One Day National Seminar on *"Women in Literature"*

March 17th, 2023

## Organized by Telugu, Hindi, Oriya and English Departments

---




Lighting of the Lamp by Honorable Guests




Message by Dr.T.Govindamma ,Principal, GDC Tekkali




Seminar Theme by Convener Prof.A.Sitaratnam,
Chair Person of BOS, Dept. of Telugu, Andhra University, Vishakapatnam




Message by Prof.N.Venkata Rao, Vice Chancellor,
Dr.B.R.Ambedkar University,Etcherla, Srikakulam Dt




Message by Dr.Nandamuri Lakshmi Parvathi,
Chair Person, Telugu Akademi, AP.




Key Note Address by Sri.M.S.V.Ganga Raju, Poet, Writer, Translator




English Resource Person Dr.K.Surya Chandra Rao,
Principal, GDC, Pathapatnam, Addressing the Gathering.




Speech by English Resource Person Dr.K.Raja Manikyam
Asst.Prof. of English, Andhra University, Visakhapatanam.

# Paper Presentations






# Paper Clippings

స్థానికం / సాక్షి

## మహిళలు ధైర్యంగా వ్యవహరించాలి



లక్ష్మీపార్వతిని సన్మానిస్తున్న సాహిత్య సాంస్కృతిక సమాఖ్య, అభ్యుదయ రచయితల సంఘం, కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు

- తెలుగు అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి

**టెక్కలి:** ఓ వైపు మహిళలు అంతరిక్షం వైపు దూసుకెళ్తుంటే.. మరోవైపు కొందరు చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఇలాంటి పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవాలని తెలుగు అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన పూర్వపు విద్యార్థుల సౌజన్యంతో 'సాహిత్యంలో మహిళ' అనే అంశంపై శుక్రవారం నిర్వహించిన జాతీయ సెమినార్‌కు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ ఆధ్వర్యంలో లక్ష్మీపార్వతిని విద్యార్థులంతా సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సెమినార్‌లో లక్ష్మీపార్వతి మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో కంటే సాహిత్య రంగంలో మహిళలు ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. మహిళలు శతశాతం విద్యాభివృద్ధి సాధించాలన్నారు. ఎన్‌టీఆర్, వైఎస్సార్ తర్వాత ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌లో మహిళా సాధికారత, విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. వైఎస్సార్ హయాంలో అమలు చేసిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంతో ఎంతో మంది ఉన్నత విద్యనభ్యసించారని పేర్కొన్నారు. ఇప్పుడు విద్యా దీవెన, వసతి దీవెన పథకాలు నిరుపేద విద్యార్థులకు అండగా నిలుస్తున్నాయని, ముఖ్యంగా మహిళల విద్యా సాధికారతకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు.

అనంతరం అంబేడ్కర్ యూనివర్సిటీ వీసీ ఎన్.వెంకటరావు మాట్లాడుతూ ఒక కుటుంబంలో మహిళ విద్యావేత్తగా మారితే ఆ కుటుంబం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా టెక్కలికి చెందిన సాహిత్య సాంస్కృతిక సమాఖ్య ప్రతినిధులు జీవీ రెడ్డి మాస్టారు, బి.అయ్యబాబు తదితరులు లక్ష్మీపార్వతిని సన్మానించారు. ఈ సందర్భంగా అభ్యుదయ రచయితల సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ జ్యోతి ఫ్రెడరిక్ వీరగున్నమ్మ చరిత్ర పుస్తకాన్ని లక్ష్మీపార్వతికి అందజేశారు. కార్యక్రమంలో రచయిత ఎం.ఎస్.వి.గంగరాజు, ఏయూ తెలుగు అధ్యాపకురాలు ఎ.సీతారత్నం, వివిధ యూనివర్సిటీలకు చెందిన అధ్యాపకులు ఎస్.కమలాకర్‌శర్మ, పఠాన్ ఖాసింఖాన్, ఎస్‌వీవీఎస్ నారాయణరాజు, చంద్రశేఖర్ దాస్, సూర్యచంద్ర, విజయభారతి, రాజామాణిక్యం, బి.సతీష్‌కుమార్, ల్యాక్‌పాల్, లీలాపద్మజ, బి.ఝాన్సీరాణి, జగన్నాథ్ బిసై, కె.గొల్ల, జి.కసవయ్య, వి.తిరుల మరావు తదితరులు పాల్గొన్నారు.

**సాహిత్యంలో మహిళలది గొప్ప పాత్ర**

సాహిత్య రంగంలో మహిళలది గొప్ప పాత్ర అని టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి అన్నారు. టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సాహిత్యంలో మహిళ జాతీయ స్థాయి సెమినార్‌లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాహిత్య రంగంలో మహిళలు చేసిన సేవలను ఆయన కొనియాడారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న నందమూరి లక్ష్మీపార్వతి

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని తెలుగు అకాడమీ ఛైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. శుక్రవారం టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'సాహిత్యంలో మహిళ' అంశంపై నిర్వహించిన జాతీయస్థాయి ఒకరోజు సదస్సులో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తెలుగు ఔన్నత్యాన్ని కొనియాడారు. ఎన్టీఆర్‌తోనే సంక్షేమపాలన ప్రారంభమైందని, వైఎస్ రాజశేఖరరెడ్డి తర్వాత ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంతకుమించిన సంక్షేమాన్ని అమలుచేస్తున్నారన్నారు. అంబేడ్కర్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ నిమ్మ వెంకటరావు మాట్లాడుతూ అమ్మే ఆదిగురువు అని, అభివృద్ధికి మూలం విద్య అని అన్నారు. అనంతరం సదస్సులో పలువురు వక్తలు మాట్లాడారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్రిన్సిపల్ గోవిందమ్మ, సాహితీవేత్త గంగరాజు, ఏయూ తెలుగు ఆచార్యిని ఎ.సీతారత్నం తదితరులు పాల్గొన్నారు.

## ABN ఆంధ్రజ్యోతి — మహిళా సాధికారిత పెరగాలి

- ఏపీ తెలుగు అకాడమీ ఛైర్‌పర్సన్ లక్ష్మీపార్వతి



సదస్సులో మాట్లాడుతున్న నందమూరి లక్ష్మీపార్వతి

**టెక్కలి రూరల్:** సమాజంలో మహిళలు విద్య, ఆర్థిక, సామాజికరంగాల్లో మరింత సాధికారత సాధించాలని ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ ఛైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'సాహిత్యంలో మహిళ' అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మెరుగైన సమాజ నిర్మాణంలో మహిళలు కీలకపాత్ర పోషించాలని ఆకాంక్షించారు. సాంకేతికతకు అనుగుణంగా మహిళలు అన్ని రంగాల్లో ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. డా.బీఆర్ఏయూ వీసీ నిమ్మ వెంకటరావు మాట్లాడుతూ.. మహిళలను గౌరవించడం ద్వారా ఉత్తమమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. టి.గోవిందమ్మ అధ్యక్షతన జరిగిన సదస్సులో టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డా.ఎ.సీతారత్నం, ఎంఎస్‌వీ గంగరాజు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ వి.ల్యాక్‌పాల్ పాల్గొన్నారు.